2 లో..



విద్య--వైద్యానికి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యత

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి




మంగళవారం 13 జనవరి 2026 పేజీలు : 14

## భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు - స్వామి వివేకానంద

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

నల్గొండ జనవరి 12 (ప్రజా జ్యోతి)

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వీటి కాలని వద్దగల స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..వివేకానంద బోధనలు నేటి యువత కు స్ఫూర్తి దాయకమని వారు ఆచరించిన మార్గం ప్రతి ఒక్కరికి అనుసర ణీయమని వారి ఆదర్శాలను ముందుకు...మిగతా 2లో



### ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్లలో డాక్యుమెంట్

# రైటర్ల మోసాలు

**చౌటుప్పల్ మండలంలో 265 డాక్యుమెంటలో 1. 25 కోట్లు కాజేత..? సంస్థాన్ నారాయణపురం మండలంలో 36 డాక్యుమెంట్లలో మోసాల గుర్తింపు..!? ప్రభుత్వానికి కోట్లలో నష్టం..!?**




సంస్థాన్ నారాయణపురం, జనవరి 12, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన "ధరణి", "భూభారతి" యాపులలో భూమి రిజిస్ట్రేషన్లలో అనేక లొసుగులు ఉన్నట్లుగా తెలుస్తుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 5 సంవత్సరాల క్రితం తీసుకువచ్చిన ధరణి యాప్ లో లోపాలు ఉన్నాయని ఎన్నికల్లో విస్తృత ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టినట్లు ప్రకటించిన భూభారతి యాప్ లోనూ అనేక లోపాలు ఉన్నట్లుగా బయటపడింది. డాక్యుమెంట్ రైటర్లు భూమి రిజిస్ట్రేషన్ ల సమయంలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన చాలాన్ డబ్బులను కోట్లలో కాజేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినట్లుగా గుర్తించి విచారణలు చేపట్టింది. ప్రధానంగా రంగారెడ్డి, జనగాం, వరంగల్ తోపాటు యాదాద్రి ...మిగతా 2లో

## సీసీ రోడ్లు శంకుస్థాపన

చిట్యాల జనవరి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): నల్గొండ జిల్లా, చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలో సర్పంచ్ ఆవుల సుందర్ యాదవ్ గ్రామ అభివృద్ధిలో భాగంగా చిన్నగాపర్తిలో 10 వార్డ్ (మోర్సుగూడెం) సిసి రోడ్లు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నర్సింహ్మా, దేశపాక మధు, మాజీ ఎంపీటీసీ ఉప్పరబోయిన అంజమ్మ స్వామి, ఉపరబోయిన సత్యనారాయణ రుద్రారపు శంకరయ్య,బీరం రత్నారెడ్డి మిర్యాల జగన్నాథం బెల్లంకొండ నరసింహ, పిశాటి సత్తిరెడ్డి, చప్పిడి చంద్రారెడ్డి నల్ల రాఘవరెడ్డి, యాదయ్య, లింగస్వామి అన్నెపు కార్తీక్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు

నల్గొండ జనవరి 12(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంతి వర్యులు రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, ఎస్.సి., వయో వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్, వికలాంగుల కాపరేటివ్ కార్పొ రేషన్ చైర్మన్ ముత్తినేని వీర య్య, ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్,...మిగతా 2లో





## మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలు అర్ధరహితం

పేజీ 2లో

గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది
రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో గెలుస్తాం
పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి
జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు

# విద్య--వైద్యానికి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యత

**అన్నారం గ్రామంలో అంగన్వాడి భవనం, ఆరోగ్య ఉప కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే మందుల**

**తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో నీ ప్రజా ప్రభుత్వం విద్యా,వైద్యానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనం, ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్యం, పిల్లలకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని చెప్పారు. అంగన్వాడి భవనంతో





చిన్నారులకు సురక్షిత వాతావరణంలో పోషణ, విద్య అందుతుందని, ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా గ్రామస్థులకు దగ్గర్లోనే వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండదని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు తీసుకువస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను,దాయం ఝాన్సీ రాజిరెడ్డి, ప్రవీణ్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీడీవో శేష్ కుమార్, డిఎంఅండ్ హెచ్ ఓ వెంకటరమణ, డాక్టర్ లింగమూర్తి, సిడిపిఓ శ్రీజ,పంచాయతీ రాజ్ డిఈ లింగా నాయక్, ఏ ఈ మహేష్, గ్రామ కార్యదర్శి రమేష్, సంబంధిత అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ వార్డు సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు - స్వామి వివేకానంద

**నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

తీసుకుపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ ముందడి సైదిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కనగల్ మండల పార్టీ అధ్యక్షులు అయితగొని యాదయ్య, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి, మెరుగు గోపి, గంజి రాజేందర్, పెండెం ధనుంజయ, శ్యాంసుందర్, దొడ్డి రమేష్, కంకణాల వెంకటరెడ్డి, మాతంగి అమర్, పొట్టబత్తుల నాగరాజు, జెల్లా మధు, ఆవుల శ్రీకర్ సిలువేరు అమరేందర్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే బొల్లం వ్యాఖ్యలు అర్ధరహితం

**గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది**

**రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో గెలుస్తాం**

**పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి**

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు**

**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**



గ్రీన్ ట్రిబ్యునల్ బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి వారు పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి నిరంతరం బాధితులకు అండగా ఉంటున్నారని అటువంటి వారిపై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాలు అనంతరం స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి బాధితుల దగ్గరికి వెళ్లి వారికి భరోసా కల్పించారాని అన్నారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 375 మంది బాధితుల పక్షాన కోర్టులో పోరాటం చేస్తామని తెలిపారు. మల్లయ్య ను ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని ఆయన పాలనలో ఎంత అవినీతి జరిగిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి చొరవతో కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలో వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని 100 పడకల ఆసుపత్రి, విశ్వవిద్యాలయాలు, రైతులకు లిఫ్టులు వంటి అభివృద్ధి పనులతో రాష్ట్రంలోనే కోదాడ అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో అన్ని వార్డులో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యడవల్లి బాల్ రెడ్డి, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కాంపాటి శ్రీను, పాలూరి సత్యనారాయణ, అంబడికర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ధరణి, భూభారతి రిజిస్ట్రేషన్లలో డాక్యుమెంట్ రైటర్ల మోసాలు

**చౌటుప్పల్ మండలంలో 265 డాక్యుమెంటలో 1. 25 కోట్లు కాజేత..?**

**సంస్థాన్ నారాయణపురం మండలంలో 36 డాక్యుమెంట్ల లో మోసాల గుర్తింపు..!?**

**ప్రభుత్వానికి కోట్లలో నష్టం..!?**

(మొదటి పేజీ తరువాయి)

భువనగిరి జిల్లాలోనూ పలువురు డాక్యుమెంట్ల రైటర్లు ఈ స్కామ్ లకు పాల్పడినట్లుగా కోట్ల రూపాయలను కాజేసినట్లుగా తెలుస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 13 వందల డాక్యుమెంట్లలో ప్రభుత్వానికి చెల్లించాల్సిన డబ్బులను డాక్యుమెంట్ రైటర్లు కోట్లలో కాజేసినట్లుగా అధికారులు గుర్తించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ స్కామ్ లో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల డాక్యుమెంట్ రైటర్లు ఉన్నట్లుగా అంతర్గత విచారణలో గుర్తించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు పూర్తిస్థాయి విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. చౌటుప్పల్ మండలంలో భారీ స్థాయిలో 265 డాక్యుమెంట్లలో కోటి 25 లక్షల రూపాయలను, సంస్థాన్ నారాయణపురం మండలంలో 36 డాక్యుమెంట్లలో లక్షల్లో డబ్బులను కాజేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం చేకూర్చినట్లుగా అధికారులు గుర్తించినట్లుగా తెలుస్తుంది. మండలంలోని నలుగురు డాక్యుమెంట్ రైటర్లు ఈ స్కామ్లలో ఉన్నట్లుగా తెలుస్తుంది. చౌటుప్పల్ ఆర్డిఓ ను అంతర్గత విచారణకు అధికారిగా నియమించి విచారణ చేపట్టినట్లుగా తెలుస్తుంది. ఎన్ని రకాల టెక్నాలజీని వాడి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న భూ రిజిస్ట్రేషన్ల యాప్లలోను కొన్ని లొసుగులను ప్రభుత్వం గుర్తించలేకపోతున్నట్టుగా ఈ స్కామును బట్టి తెలుస్తుంది. భూమి రిజిస్ట్రేషన్లలో జరుగుతున్న ఈ స్కాము బయటపడడంతో భూములు కొనుగోలు చేసిన వారు ఆందోళన లు చెందుతున్నట్లుగా తెలుస్తుంది. ఈ స్కాముల కు పాల్పడిన వారి పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# ప్రణామ్ వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ప్రారంభోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ శైలజ వర్చువల్ గా, ప్రారంభించడం జరిగింది నల్లగొండ జిల్లా లో బడుగు చంద్రశేఖర్ ఐఏఎస్ నల్గొండ జిల్లా కలెక్టర్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వయో వయోవృద్ధులు ఒంటరి తనంతో బాధపడుతున్నారని, మానసికంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అలాంటి వారికి కాలక్షేపం కొరకు డే కేర్ సెంటర్ నిర్వహించడం హర్షించదగ్గ విషయమని, నల్లగొండ పట్టణంలో నడిబొడ్డున గల అటువంటి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బిల్డింగ్ నందు ఇక్కడ వినోదము కాలక్షేపము ఆటలు, వైద్య సలహా సూచనలు ఇవ్వడం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. జిల్లా సంక్షేమ అధికారిని కెవి కృష్ణవేణి మాట్లాడుతూ డే కేర్ సెంటర్ ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నడుస్తుందని, సీనియర్ సిటిజన్స్ కొరకు డే కేర్ సెంటర్ నందు టీవీ, ఇండోర్ గేమ్స్, లైబ్రెరీ, విశ్రాంతి తీసుకొనుటకు సౌకర్యాలు కల్పించామని, స్నాక్స్, పండ్లు అందించబడినని, వయో వృద్దులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని, ప్రణామ్ వయో వృద్ధుల డే కేర్ సెంటర్ అరుణ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ వారిచే నిర్వహణ చేయబడుతుందని తెలిపారు స్వచ్ఛంద సంస్థ మరియు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నడపబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ కలర్ సొసైటీ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, గృహ నిర్మాణ సంస్థ పిడి రాజకుమార్, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, సుదర్శన్ రెడ్డి, సిడిపిఓ, నిర్మల, చంద్రకళ, ఆశ్రమంజు, కతీజా, ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ మునగాల నాగిరెడ్డి, వెంకట్ రెడ్డి నవీన్ సద్దాం పాల్గొన్నారు.



# గుండాలలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ విజయవంతం



**గుండాల, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీని సోమవారం గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.మండలంలోని యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ ర్యాలీ విజయవంతంగా ముగిసింది.మండల ఎంపీడీవో కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో గుండాల ఎస్సై తేజం రెడ్డి, ఎంపీడీవో చండీరాణి,ఎమ్మార్వో హరికృష్ణ,ఎంపిఓ సలీం,ఎంఈఓ అగ్గి రాములు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక,మానసిక వికాసానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు.చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహించాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ,క్రీడాభిమానులు,అధికారులు,ప్రజాప్రతినిధులు,యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం కప్ టార్చ్ ర్యాలీని విజయవంతం చేశారు.

# వ్యవసాయ రాయితీ యంత్రాల పంపిణీ

## ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**ఆలేరు జనవరి 12( ప్రజా జ్యోతి)**

రైతులు ఆదాయం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో మార్కెట్ యార్డులో యంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఆధునిక యంత్రాల వినియోగంతో వ్యవసాయ ఖర్చులు తగ్గి దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. అనంతరం రైతులతో ముచ్చటించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, డీఏవో వెంకటరామిరెడ్డి, రైతు విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త శ్రీలత, యాదగిరిగుట్ట ఏడిఏ శాంతి నిర్మల, ఆలేరు ఏ డి ఏ శ్రీనివాస్ గౌడ్, మండల తాసిల్దార్ ఆంజనేయులు ,కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మాజీ ఎంపీపీ అశోక్, పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎజాస్,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, డైరెక్టర్లు కిష్టయ్య, యాదగిరి, మైసయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# త్రికూటేశ్వరాలయానికి దాతృత్వం చాటిన ప్రవాస భారతీయులు

## పోరెడ్డి దామోదర్ రెడ్డి దంపతులు

**పెన్ పహాడ్ మండలం జనవరి 12 (ప్రజాజ్యోతి):**

ప్రవాస భారతీయులు పోరెడ్డి దామోదర్ రెడ్డి పెన్పహాడ్ మండలంలోని నాగుల పహాడ్ గ్రామంలోని ప్రఖ్యాత త్రికూటేశ్వరాలయ అభివృద్ధికి తమ దాతృత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనాన్ని కల్పించాలనే ఉద్దేశంతో, ఎండ వేడిమి మరియు వర్షకాలంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు భక్తుల కోసం క్యూ కాంప్లెక్స్ నిర్మాణానికి దామోదర్ రెడ్డి దంపతులు సహకారం అందించారు. వారి సహాయంతో సుమారు యానబై వేల రూపాయలు బడ్జెట్‌తో ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు క్యూ కాంప్లెక్స్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఇప్పటికే ఆలయ ప్రాంగణానికి చేరుకుంది. ప్రధాన గేటు నుండి ఆలయం వరకు క్యూ కాంప్లెక్స్ నిర్మాణం



చేపట్టనుండగా, దీని ద్వారా భక్తులకు క్రమబద్ధమైన మరియు సౌకర్యవంతమైన దర్శన అవకాశం కలగనుంది. ఈ అభివృద్ధి కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు మరియు ఆలయ ట్రస్ట్ సభ్యులు, దామోదర్ రెడ్డి దంపతులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వారి సేవాభావం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# ఘనంగా యాదగిరి 26వ వర్ధంతి

## సిపిఎం జిల్లా నాయకులు ఇక్బాల్, మండల కార్యదర్శి వెంకటేష్



**ఆలేరు జనవరి 12 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మోరిగాడి యాదగిరి 26వ వర్ధంతి పార్టీ కార్యాలయంలో సోమవారం సిపిఎం జిల్లా నాయకులు ఇక్బాల్, మండల కార్యదర్శి వెంకటేష్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడారు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ చంద్రశేఖర్, మండల నాయకులు సుదగాని సత్త రాజయ్య, రమేష్, పౌలు ,అజయ్, బాలరాజు, మతిన్ ఖలీల్, రాజు ,నాగరాజు, అశోక్ ,కళ్యాణ్, మసూద్ ,అమర్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**గుండాల, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

గుండాల మండలంలోని రామారం గ్రామంలో వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కమిటీ అధ్యక్షుడు ఈరసరపు మహేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి గుండాల మండల సబ్ ఇన్స్పెక్టర్ తేజం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,యువత కలిసి స్వామి వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఎస్సై తేజం రెడ్డి మాట్లాడుతూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా గ్రామ యువతకు శుభాకాంక్షలు తెలిపారు.



# యువత మంచి సమాజ నిర్మాణమునకు కృషి చేయాలి

## తూర్పు గూడెం సర్పంచ్ దూపటి లక్ష్మీ వెంకటేష్

ఆలేరు జనవరి 12( ప్రజా జ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో నిర్వహించిన యువజన ఉత్సవాలలో భాగంగా గ్రామంలోని మహిళలకు, యువతులకు ముగ్గుల పోటీలు,యువకులకు డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడమైనది . ఈ పోటీలను సర్పంచ్ దూపటి లక్ష్మీ వెంకటేష్ ప్రారంభించి ,మాట్లాడుతూ యువత మంచి సమాజాన్ని నిర్మించాలని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో సమాన అవకాశాలను అందిపుచ్చుకొని సమాజంలో ముందుండాలని,ఆర్థిక స్వాలంబన,మహిళలసాధికారతకు కృషి చేయాలని అన్నారు. అలాగే యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని యువత డ్రగ్స్, గంజాయి, మందు వ్యసనాలకు దూరంగా ఉండాలని, ఆన్లైన్ బెట్టింగ్ లకు, యువత, ఉద్యోగస్తులు అలవాటు పడి అప్పుల పాలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఇలాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి చదువు, ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని తమ జీవితాల తో పాటు ,మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని అన్నారు.అలాగే ముగ్గుల పోటీలు మహిళల్లో సృజనాత్మకత ను వెలికి తీస్తుంది అని,క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు , యువత మధ్యన మంచి స్నేహ పూర్వక సంబంధాలను మెరుగు పరుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లుఎదుల సందీప్, కొత్తోజు జానమ్మ,చంద్రగిరి అలివేల, నవ్య,మాదాను హృదయ మేరీ,సురేష్, నర్సింహా ,స్రవంతి, రేణుక, పవిత్ర,అభినయ, మౌనిక, శిరీష, మానస, దీక్షిత, సంగీత,శ్రీవాణి, మానస,మహేశ్వరి,హరి పుష్పం,శివ,అశోక్, శ్రీకాంత్,నరేందర్, మల్లేశ్,సాయి,చందు, ఎలేందర్, యశ్వంత్, రంజిత్,నితిన్,కరుణాకర్, అరవింద్,ఓంకార్,మనీష్, అభి, బాలాంజన్, సాయి, రాము, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక స్పృహకు అద్దం పట్టే ప్రజా జ్యోతి దినపత్రిక

## నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి, జనవరి 12,(ప్రజా జ్యోతి):**

ప్రజా జ్యోతి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మందుల సామిల్ మందుల సామెల్ సోమవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమస్యలు, సామాజిక అంశాలను నిరంతరం ప్రజల ముందుకు తీసుకెళ్లడంలో ప్రజా జ్యోతి కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు.

సమాజ హితాన్ని దృష్టిలో పెట్టుకుని సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మీడియా బాధ్యత ఎంతో ఉందని తెలిపారు. ప్రజా జ్యోతి క్యాలెండర్ ప్రజల్లో అవగాహన పెంపొందించేలా, సమాజానికి దిశానిర్దేశం చేసేలా రూపొందించబడిందని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజా సేవకు దోహదపడతాయని, భవిష్యత్తులోనూ ప్రజా జ్యోతి సంస్థ మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మద్దిరాల మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మద్దిరాల సర్పంచ్ రాంపాక నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పచ్చిపాల సుమతి వెంకన్న,జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్,దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా జ్యోతి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కొండగడుపుల ఎల్లయ్య, నాగారం రిపోర్టర్ మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియాపై ఆందోళన అవసరం లేదు .. ఏడీఏ ప్రశాంతి



**మునగాల జనవరి 12 (ప్రజా జ్యోతి):--**

మునగాల మండలంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకురాలు శ్రీమతి ప్రశాంతి తెలిపారు. సోమవారం మండలంలోని ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ప్రస్తుతం మండలంలో 5,063 బస్తాల యూరియా ఉన్నాయని, సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్లతో పాటు మార్క్‌ఫెడ్ వద్ద కూడా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు.అలాగే రైతు గుర్తింపు కార్డు తప్పనిసరి అని, పీఎం కిసాన్ తదితర పథకాల లబ్ధి పొందాలంటే రైతు నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు నమోదు చేయని రైతులు మీ-సేవ కేంద్రాల్లో లేదా వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. రాజు, వ్యవసాయ విస్తరణ అధికారి ఎం. రమ్య తేజ, పాల్గొన్నారు

# గ్రామీణ సంప్రదాయాలకు పునర్జీవంముగ్గుల పోటీలు

## సర్పంచ్ గుండు రామాంజి గౌడ్

**గరిడేపల్లి,జనవరి 12(ప్రజా జ్యోతి):**

గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు పునర్జీవం పోసేలా మా గ్రామంలో ముగ్గుల పోటీలను ఘనంగా నిర్వహించామ ని గ్రామ సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ తెలిపారు.సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామం లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గులు కేవలం అలంకరణ మాత్రమే కాదని అవి మన సంస్కృతి,మహిళల కళాత్మకతకు ప్రతీకనీ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ మహిళల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి



తీసేందుకు ఈ ముగ్గుల పోటీలను నిర్వహించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బల్దూర్ సందీప్,గుండు అశోక్,కరుణాకర్,వీరబాబు, పంచాయతీ సెక్రెటరీ సునీత, గుండు నరసింహ,రాజు ముగ్గుల కమిటీ మెంబర్స్ కోల సంధ్య, నాగమణి,సతీష్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

## సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

**మునగాల, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 12వ తారీకు నుండి 17 వ తారీకు వరకు( ఆరు రోజు)లపాటు ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆదేశాల మేరకు మునగాల గ్రామంలో కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంట్లో



చెత్తబుట్టలను ఏర్పాటు చేసుకొని చెత్తబుట్టల్లోనే వేయాలని, గ్రామపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని, అలా చేయకపోతే గ్రామం అశుభ్రంగా మారి దోమలు వ్యాపించి విష జ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, , గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా జ్యోతి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## కొద్ది కాలంలోనే ప్రజాధరణ పొందిన ప్రజా జ్యోతి

## గుండాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల జనవరి 12(ప్రజా జ్యోతి):**

పత్రికలు ప్రజా సమస్యల పరిష్కారానికి వారధిగా నిలవాలని గుండాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడపర్తి భాస్కర్, పొడిశెట్టి వెంకన్న గౌడ్ అన్నారు.సోమవారం గుండాల మండల కేంద్రంలో ప్రజా జ్యోతి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కొడపర్తి భాస్కర్ మాట్లాడుతూ..నిర్భయంగా నిజాలను నిరూపిస్తూ అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలకే ఎల్లప్పుడూ ప్రజాదరణ ఉంటుందన్నారు.కొద్ది కాలంలోనే ప్రజా జ్యోతి పత్రిక ప్రజల్లో మంచి గుర్తింపు సాధించిందని ప్రశంసించారు.ఇదే విధంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,అధికారులను మరియు ప్రజాప్రతినిధులను అప్రమత్తం చేస్తూ ప్రజల ఆదరణను మరింతగా పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి మండల రిపోర్టర్ సుదగాని హరికృష్ణ గౌడ్, దేవరాయ రమేష్,ఆవుల శీనువాస్ కొడపర్తి శేఖర్,మైస రమేష్, శంకర్, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూర్‌లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



**మోత్కూర్ జనవరి 12 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జాతీయ యువజనోత్సవం సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ (మోత్కూర్) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం మోత్కూరు పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ దవాఖాన, పాత బస్టాండ్ ప్రాంగణంలో జరిగింది. రక్తదాన శిబిరానికి తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల సామేలు, ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను రక్షించవచ్చని, యువత సమాజ సేవలో ముందుండి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద బోధించిన సేవా భావనను యువత ఆచరణలో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు, యువజనులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

# గ్రామ స్థాయి నుంచే రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు రావాలి

## జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావు

**గరిడేపల్లి,జనవరి 12,(ప్రజా జ్యోతి) :**

గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్--19 కబడ్డీ పోటీలను సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నామా నరసింహరావు ప్రారంభించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గ్రామ స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించ డం నిజంగా అభినందనీయ మని అన్నారు.సర్వారం గ్రామం నుంచి క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎదిగి గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని



ఆకాంక్షించారు.క్రీడాకారుల అభివృ ద్ధికి జిల్లా కబడ్డీ అసోసియే షన్ తరఫున ఎల్లప్పుడూ సాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతకాయల నాగేశ్వర్ రావు,నాగిరెడ్డి, అంబేద్కర్ యువజ న సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి వివేకానందుడు మోత్కూర్‌లో బిజెపి నేతల నివాళి

**మోత్కూర్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని నేడు భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా బిజెపి మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు, గుధే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ఆయన కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదు, భారతీయ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ధీశాలి. నీవు ఏది తలిస్తే అది అవుతావు" అని చాటిన వివేకానందుడి మాటలు నేటి యువతకు దిక్సూచి. కుల, మత వివక్షలు లేని, విద్యావంతులైన యువతతో కూడిన బలమైన భారతాన్ని ఆయన కలలుగన్నారు. స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు, ఒక మహోన్నత శక్తి. భరతమాత కన్న గర్వించదగ్గ బిడ్డ. ఆయన కేవలం 39 ఏళ్ల వయసులోనే ప్రపంచానికి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికీ ప్రపంచం మర్చిపోలేదు ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక మార్పులో మనవంతు పాత్ర పోషిద్దాం, అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల ఉపాధ్యక్షులు కుంటి సతీష్ బండి మహేష్, వల్లపు మల్లేశం యాదవ్, ముక్కామల గణేష్ కందికట్ల అజయ్ ముక్కామల శివ, గుణగంటి వెంకన్న తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కామ్రాన్ వివాహ వేడుకలో పాల్గొని దీవించిన అతిరధ మహారధులు శ్రేయోభిలాషులు





**భువనగిరి,జనవరి 12**

(ప్రజాజ్యోతి)ప్రముఖ జర్నలిస్ట్ మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు,ఎండీ ఇంతియాజ్ అల్లుడు,ఎండీ కామ్రాన్, హుస్సేన్,వివాహ వేడుక హైదరాబాద్ లోని మీనా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా,జరిగింది..ఈ పెళ్లి వేడుకలో రాజకీయ నాయకులు,శ్రేయోభిలాషులు అందరు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతు కామ్రాన్ హుస్సేన్,ఆఫ్రీన్ లు నిండు నూరేళు కలకాలం చల్లగా ఉండాలని దీవించారు.వారి దాంపత్య జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా సదా వర్ధిల్లాలని అలాగే నిండు నూరేళ్లు పిల్ల పాపలతో సంతోషంగా జీవించాలని మనసారా ఆకాంక్షించారు

# భరతనాట్యానికి చేసిన కృషికి గాను నాట్యగురు తిరుపతిస్వామికి 'సేవారత్న' 2026 పురస్కారం

**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ అంతర్జాతీయ కర్నాటిక్ సంగీతం అండ్ డ్యాన్స్ అసోసియేషన్, గొప్ప ప్రతిష్టతో, శాస్త్రీయ రంగంలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, ఈసారి ఈ అవార్డుకు నాట్యగురు తిరుపతిస్వామిని ఎంపిక చేసింది.

తిరుపతిస్వామి మార్గదర్శకత్వంలో శ్రీ తన్వి నటరాజ్ నృత్య పాఠశాల నిర్వహణ ద్వారా, భరతనాట్యంలో ఇప్పటివరకు పద్దెనిమిది ప్రపంచ రికార్డులు సాధించారు, పదుల సంఖ్యలో విద్యార్థులు ఈ రికార్డులను సాధించారు. ప్రపంచ కార్యక్రమాల ద్వారా శాస్త్రీయ కళలను ప్రోత్సహించడంలో అంకితభావంతో కూడిన సేవ, సాంస్కృతిక నాయకత్వం,తిరుగులేని మద్దతుకు గుర్తింపుగా తిరుపతిస్వామి భరతనాట్యానికి చేసిన సేవలకు గాను ఈ అవార్డు ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అంతర్జాతీయ అవార్డు మన నాట్యగురువు తిరుపతిస్వామికి రావడం పట్ల నృత్య విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.






# రెవెన్యూ రికార్డులు కోర్టు తీర్పులు ప్రకారమే భూమి సాగు చేసుకుంటున్నాం

## కోర్టు తీర్పులు అన్నీ ఆ భూమి తమదేనాని తేల్చాయి

**కోదాడ టౌన్,జనవరి 12 (ప్రజా జ్యోతి):**



కోర్టు తీర్పులు రెవెన్యూ అధికారుల ధ్రువీకరణతోనే తమ భూమిని సాగు చేసుకుంటున్నామని కోదాడ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన రైతులు మల్లు సైదిరెడ్డి, వెంకటరెడ్డి, ఏసి రెడ్డి,గోవిందరెడ్డిలు స్పష్టం చేశారు. సోమవారం శ్రీరంగాపురంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1970-71 నుంచి 2018 ధరణి రాకముందు వరకు కబ్జాలో తామే ఉండి సాగు చేసుకున్నామని 2019 తర్వాత మల్లు భిక్షమారెడ్డి, వారి సోదరుడు వెంకటరెడ్డి రెవెన్యూ అధికారులను తప్పుదోవ పట్టించి మాకు పట్టాదారు పాసుబుక్కులు రాకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఇటీవల ఎమ్మార్వో కూడా ఆ భూమి తమకి చెందినదిగా ధ్రువీకరించారని ఇకపై ఆ భూమిలో తమే సాగు చేసుకుంటామని అన్నారు. ఎన్ ఎస్ పి కెనాల్ కు చెందిన భూమి వాటాదారులు అందరిలోంచి సమానంగా పోవాలి కాని తమ తండ్రి మల్లు వీరారెడ్డి పేరిట అట్టి భూమి పట్టాదారుడిగా ఉండి కబ్జాలో ఎన్ఎస్పీ కాల్వ రావడం జరిగిందన్నారు. తాము రాజకీయంగా అండదండలతో ఉంటే గత 24 సంవత్సరాలుగా కోర్టులు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగి న్యాయపరంగా ఎందుకు పోరాటం చేస్తామని ప్రశ్నించారు. తమ కుటుంబ సభ్యులను ఆర్థికంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని అనేకసార్లు తప్పుడు కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లు, జైళ్ల చుట్టూ తిప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ భూమి తమదేనని భూమికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని దీనిపై ఎక్కడైనా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# కోదాడ కోర్టులో ముగ్గుల పోటీలు

**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

కోదాడకోర్టుబార్అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళ న్యాయవాదులకు, మహిళా కోర్టు సిబ్బంది కి సోమవారం నాడు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్



జడ్జి కె సురేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె భవ్యలు మాట్లాడుతూ మహిళలు ఇంటిపనులు, ముగ్గులు తమ రోజు వారీ




కార్యక్రమాల ద్వారా ఎంతో శారీరక శ్రమ చేస్తున్నారని, ఆ శ్రమనే వారి ఆరోగ్యాలకి హేతువు అవుతుందన్నారు. పండగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందిస్తాయన్నారు. సంక్రాంతి పండుగ తెలుగు రాష్ట్రాల ప్రజలు ఘనంగా జరుపుకుంటారన్నారు. ముగ్గులు మహిళల లోని సృజనాత్మక ఆలోచనలు, శక్తిని బయటపెడతాయన్నారు. ముగ్గులు వేసిన మహిళలకు బహుమతులు ఇవ్వడం జరిగింది బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు సామా నవీన్, ఎస్ వి చలం, కానుగు మురళి, సీనియర్ న్యాయవాదులు సాధు శరత్ బాబు, బెల్లంకొండ గోవర్ధన్, పిపి గౌస్ పాషా, మంద వెంకటేశ్వర్లు, రియాజ్, తాటి మురళి, కె శరత్ కుమార్, పి ఉపేందర్, ప్రసాద్, సంతోష్ నాయక్, సూపరింటెండెంట్ సి హెచ్ సౌమ్య, కె రజనీదేవి, సోహెల్, భరత్ కుమార్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# అద్దె ఇళ్లలో పేదల నరకయాతన -- ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఫైర్

### రెండేళ్లుగా తాళాలేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు

### కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ ధర్నా

### మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**





కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో కోట్ల రూపాయలతో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు రెండేళ్లుగా మౌలిక సదుపాయాలు లేక తాళాలేసి ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మండిపడ్డారు. ఇళ్లను వెంటనే నివాసయోగ్యంగా మార్చి లబ్ధిదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందని, అధికార మార్పు తర్వాత విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ వంటి కనీస సదుపాయాలను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పేదలు ఇప్పటికీ అద్దె ఇళ్లలో నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేసి ఇళ్లను అప్పగించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి ఎస్ ఐ. పందిరి విష్ణు ను సన్మానించిన సర్పంచ్ మచ్చ జయసుధ( ముత్యాలు)




**నార్కట్ పల్లి, జనవరి 12 ( ప్రజా జ్యోతి):**

నార్కట్ పల్లి నూతన ఎస్సైగా వచ్చిన పందిరి విష్ణును మండల పరిధిలోని గోపలాయపల్లి గ్రామ సర్పంచ్ మచ్చ జయసుధ ( ముత్యాలు) ఎస్సై ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోసుల భద్రాచలం, ధార యాదయ్య,కోటేష్ పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి: మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి..

**నూతనకల్.. జనవరి 12 ప్రజాజ్యోతి:**

స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు బజార్ చికెన్ సెంటర్ యజమాని గొడిశాల రేణుకలింగన్న గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలలో పాల్గొని మాట్లాడారు. భారతజాతి చరిత్రను, ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. యువతలో ఆత్మవిశ్వాసం, స్నేహభావం, ధైర్యం పెంపొందించుకోవడంలో స్వామి వివేకానంద బోధనలు మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. స్వామి వివేకానంద జీవితం, వారి సందేశాలు నేటి సమాజానికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు,



మండల అభివృద్ధి అధికారి సునీత, ఎస్సై నాగరాజు, స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్, బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, ఆలయ చైర్మన్ చంద్రారెడ్డి, నాగార్జున విద్యాసంస్థల చైర్మన్ మారగాని వెంకట్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, నాగం సుధీర్ రెడ్డి, సురేందర్ గౌడ్, ఉప్పల వీరుయాదవ్, బండి అనిల్, మద్ది సంజీవరెడ్డి, భూతం సాగర్, లింగరాజు, రామ్ రెడ్డి, విటల్ రెడ్డి, బోల్క గణేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి

-పట్టణ దివ్యాంగుల సంఘం నాయకులు



**హుజూర్ నగర్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**

ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలనీ పట్టణ దివ్యాంగుల సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక టౌన్ హాలు నందు పట్టణ దివ్యాంగుల సంఘ సమావేశం లో పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు మాట్లాడారు. పట్టణ శివారులో ఉన్న రామస్వామి గట్టు వద్ద నిర్మించిన ఇందిరమ్మ కాలనీలో భాగంగా ప్రభుత్వ పథకాలు రిజర్వేషన్ల ప్రకారం దివ్యాంగులకు 5%శాతం రిజర్వేషన్లు ప్రకారం దివ్యాంగులకు మొదటి ప్రాధాన్యత కల్పించి ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో దివ్యాంగుల సంఘం నాయకులు శ్రీ కాలం శ్రీనివాసరావు,పొనుగుపాటి లక్ష్మణరావు,బంటు పుల్లయ్య,ఇందిరాల పిచ్చయ్య,నందిగామ పాపయ్య, ఇసాక్,వీరలక్ష్మి,వెంకటేశ్వర్లు,రాంబాబు పాల్గొన్నారు.

# సంప్రదాయ వైభవంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సంక్రాంతి ఉత్సవం



**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**

మండలంలోని దేశ్‌ముఖి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ వైవీ దాసేశ్వర రావు పాల్గొని మాట్లాడుతూ, సంక్రాంతి రైతుల పండుగ అని అన్నారు. పంట చేతికొచ్చిన ఆనందాన్ని పంచుకునే ఈ పర్వదినం తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలు, భోగి మంటలు, పొంగళ్లు, గాలిపటాలతో ప్రాంగణాన్ని కళకళలాడించారు. అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని వేడుకలకు మరింత వైభవం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డీన్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చదువు రాని మహిళల కోసం 'ఉల్లాస

## జిల్లాలో 61 వేలమంది చదువురాని మహిళలు ఉన్నట్లు గుర్తింపు

– మెప్మా జిల్లా పి డి శ్రీనివాస్

**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ):**

చదువురాని మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉల్లాస్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారంమిర్యాలగూడ పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకోని మహిళల కోసము ఈ ఉల్లాసు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నల్లగొండ జిల్లాలో మొత్తం 61 వేలమంది చదువురాని మహిళలను గుర్తించామన్నారు. ఇప్పుడు రిసోర్స్ పర్సన్ లు వారి యొక్క పరిధిలో పదిమంది వాలంటీర్ టీచర్లను గుర్తించి ఒక్కొక్క టీచర్ పదిమంది చదువురాని వారికి చదువు నేర్పేలా కార్యక్రమం రూపొందించామన్నారు. అదేవిధంగా ఫార్మేట్ నింపేటప్పుడు ఆధార్ కార్డు కాకుండా వేరే ఏ ఇతర గుర్తింపు కార్డులైన అందులో ఫిలప్ చేసి ఉల్లాస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని నమోదు చేయాలన్నారు. చదువు రాని వారికి చదువు చెప్పాలని





తెలియజేశారు. ఈ సందర్భంగా మెప్మా రిసోర్స్ పర్సన్ లు, ఎస్ఎల్ఎఫ్ ఓబి మెంబర్స్ మెప్మా పీడీ శ్రీనివాస్ ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ మమత, శ్రీనాథ్ మెప్మా డీఎంసీ శివాజీ, మాస్టర్ ట్రైనర్ బాలు, మెప్మా టిఎంసి బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్ , వెంకటేశ్వర్లు, సతీషు,రిసోర్స్ పర్సన్స్ ఎస్ఎల్ఎఫ్ ఓబీలు, చంద్రకళ, సోమిదేవి తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త తల్లి మృతి.. పాడే మోసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**హాలియా,జనవరి12(ప్రజా జ్యోతి)**

కార్యకర్త తల్లి మృతదేహాన్ని ఎమ్మెల్యే మోయడం అనేది తరచుగా కనిపించే సంఘటన. ఇది నాయకుడికి కార్యకర్త పట్ల ఉన్న నిబద్ధత సాన్నిహిత్యాన్ని సూచిస్తుంది. హాలియా మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ మాతృమూర్తి కాకునూరి బాలమ్మ ఆదివారం సాయంత్రం వృద్ధాప్యంతో పరమపదించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైవీర్ సోమవారం కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడెను మోసారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో



మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి,ఎడవల్లి నరేందర్ రెడ్డి,చింతల చంద్రారెడ్డి,చిట్టిప్రోలు యాదగిరి, పిల్లి ఆంజనేయులు,రాజా రమేష్ యాదవ్,వెంపటి శ్రీనివాస్,అల్లి పెద్ది రాజు యాదవ్,వర్ర వెంకటరెడ్డి, పలువురు ప్రముఖులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.

# మేధ ఫౌండేషన్ కు జాతీయ స్థాయి పురస్కారం

## స్వామి వివేకానంద జయంతి జాతీయ వేడుకలో పురస్కారాన్ని అందుకున్న మేధా సంస్థ ప్రతినిధి వసంత

**మిర్యాలగూడ, జనవరి 12,(ప్రజాజ్యోతి):**

రక్తదానంతో పాటుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చురుకుగా సేవలందిస్తున్న మిర్యాలగూడమండలానికి చెందిన మేధ ఫౌండేషన్ స్వచ్ఛంద సామాజిక సేవ సంస్థ కు జాతీయ పురస్కారం దక్కింది. సోమవారం కామారెడ్డి పట్టణం వేదికగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సేవాదళ్ మరియు కామారెడ్డి రక్తదాతల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలోనిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో ఈ పురస్కారాన్ని మేధ ఫౌండేషన్ తరపున కుట్టు మిషన్ శిక్షణ ఇంచార్జ్, సంస్థ గౌరవ సభ్యులు ఎర్ర వసంత,బాలరాజుకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీదుగా ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ ల సమక్షంలో ఈ పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ వేద ప్రకాష్,పరుష వెంకటరమణ,గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ పురస్కారానికి మేధా సంస్థను ఎంపిక చేయడం పట్ల ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పిన్నం వేణుగోపాల చారి, సహ వ్యవస్థాపకుడు కనుకుంట్ల నాగరాజు లు నిర్వాహ కులకు ధన్యవాదములు తెలిపారు. అలాగేముఖ్యంగా సంస్థలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరంలో ఎంతోమందికి శిక్షణ ఇస్తున్న ఎర్ర వసంత బాలరాజు లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు మేధా సంస్థ వ్యవస్థాపకులుతెలివారు. ఈ పురస్కారం మేధా సంస్థ వేదికగా సేవలందిస్తున్న ప్రతి ఒక్క సేవ కునికి దక్కిన గౌరవంగా భావిస్తున్నామని వారు తెలిపారు.





# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి ... సర్పంచ్ దున్న శ్రీనివాస్:

నడిగూడెం ,జనవరి 12, ప్రజా జ్యోతి:

గ్రామంలో పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఈనెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపట్టిన శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం గ్రామంలో పారిశుద్ధ్య పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి పెడతామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,దున్న లింగయ్య,దున్న మనీషా ప్రదీప్,పోలేబోయిన విజయ నాగరాజ్,మామిడి రామకృష్ణ, నాగవరపు సరస్వతి రాము, కాసాని శైలజసతీష్,గుండు మహేంద్ర



ప్రసాద్,కాసాని మాదవి గోపినాథ్,షేక్ నాజియా రియాజ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పాతకోట్ల రాము,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని శివ కృష్ణ, కిషోర్,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

: ప్రజావాణిలో స్వీకరించిన ఫిర్యాదులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. ప్రజవాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఇర్యాదులను స్వీకరించారు. గతవారం ప్రజావాణి ఫిర్యాదుల సమీక్ష సందర్భంగా జిల్లాలో మొత్తం 4600 ఫిర్యాదులు పెండింగ్ లో ఉండగా, ఈ వారంలో ఎక్కువ సంఖ్యలో ఫిర్యాదులు పరిష్కరించి జిల్లా అధికారులు ఈ సంఖ్యను 1699 కి తగ్గించారని, వీటి సంఖ్య వచ్చే వారం నాటికి 500 కు రావాలని, ఇకపై ప్రతివారం స్వీకరించే ఫిర్యాదులలో 60 రోజులకు మించిన ఫిర్యాదులు 100





కన్నా ఎక్కువ పెండింగ్ లో ఉండ రాదన్నారు. జిల్లా అధికారులు మండల,గ్రామస్థాయిలో సైతం ఫిర్యాదులు పెండింగ్లో లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సంవత్సరం నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలను అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, ఈనెల 18లోగా ముఖ్యఅతిథి సందేశానికి శాఖలు నివేదికలను పంపించాలని, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, ఉత్తమ ఉద్యోగులకు ఇచ్చే అవార్డులకు జాబితాను ఈనెల 20 లోగా పంపించాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభయానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్ ఆదేశాల మేరకు అద్దె భవనాలలో ఉండే ప్రభుత్వ శాఖలన్ని ప్రభుత్వ భవనాల్లోకి మారాలని, 30 ప్రభుత్వ శాఖలు అద్దె భవనాలలో ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. ఇందుకుగాను శాఖలలో ఖాళీ ఉన్నా చోట అద్దె భవనాలల్లో ఉన్న కార్యాలయాలను సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా రైతులను చైతన్యం చేయాలని, రైతులందరికీ భూసార ఆరోగ్య కార్డులను మంజూరు చేయాలని, పంటల మార్పిడి విధానం పై అవగాహన కల్పించాలని, వ్యవసాయ యాంత్ర పరికారణాలను రైతులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ధాన్యం సేకరణ పూర్తయినందున రైతులకు చెల్లింపులను పెండింగ్లో లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్ డి ఓ వై. అశోక్ రెడ్డి, దేవరకొండ, చండూరు ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అదనపు ఎస్పీ రమేష్, తదితరులు హాజరయ్యారు. కాగా ఈ సోమవారం 89 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.



# ముగిసిన అష్టాక్షరీ సహిత సుదర్శన నారసింహ హెూమం



హాలియా,జనవరి12(ప్రజా జ్యోతి)

పట్టణంలోని స్వయం భూ శ్రీవేంకటేశ్వరస్వామి క్షేత్రం లో ధనుర్మాసం పురస్కరించుకొని గత 207 రోజులుగా నిర్వహించిన అష్టాక్షరి సహిత శ్రీ సుదర్శన నారసింహ హెూమం సోమవారం మహా పూర్ణహుతి ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం నవ కలశ ప్రతిష్ట,విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం మూర్తి కుంభ ఆవాహన,శ్రీ వెంకటేశ్వర స్వామి మూలవరులకు పంచామృత అభిషేకము మహా కుంభ ప్రోక్షణ,తీర్థ ప్రసాద గోష్టి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి భక్తుల అధిక సంఖ్యలో తరలివచ్చారు. పితా వెంకటేశ్వరరాజు మనాది రవీందర్, నామోజు లింగాచారి,చీనా నాయక్,అనిల్,అ రుణ,వరలక్ష్మి, చంద్రకళ,లావణ్య,చిట్టేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యతనిస్తుంది

## ఏఎంసి చైర్పర్సన్ తిరుపతమ్మ సుధీర్.

నడిగూడెం, జనవరి 12, ప్రజా జ్యోతి:

క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహిస్తున్న వాలీబాల్ పోటీలను సర్పంచులు బూత్కూరి వెంకటరెడ్డి,దున్నా శ్రీనివాస్,అట్టూరి పుష్ప నాగేందర్ రెడ్డి,గోసుల రాజేష్, ఎస్సై అజయ్ కుమార్ లతో కలసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. క్రీడా పోటీ నిర్వహించిన వై వి ఆర్ యువసేన సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా పోటీల ప్రారంభ కార్యక్రమానికి వచ్చిన అతిథులను,పీడీలను నిర్వాహకులు శాలువా, మెమొంటాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు ఎలుగూరి నాగరాజు,దోసపాటి రవి,వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,గుండు మహీందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్,నాగవరపు సరస్వతి రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,గుండు చిన్న శ్రీను,కాసాని శివ లింగం,గుండు విజయరామారావు,పల్లపు శ్రీను,పాతకోట్ల రాము,,శ్రీరాముల శ్రీను,మౌలాన,కాసాని శివకృష్ణ,పీడీలు పేరెల్లి కోటి, పాతకోట్ల ప్రకాశ్,కలకొండ సృజన్,పాతకోట్ల నాగరాజు, ఉపాధ్యాయులు మేరాజుద్దున్,ఇంతియాజ్, నిర్వాహకులు కిరణ్,సతీష్, శ్రీను,ఉపేందర్,గోపాల్,చారి, ఎల్లయ్య, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు...



# ఘనంగా స్వామి వివేకానంద 164 వ జయంతి

### వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

### స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి





నల్గొండ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి): వివేకానందుని బోధనలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవం, స్వామి వివేకానంద 164 వ జయంతి ని పురస్కరించుకొని సోమవారం ఆయన అదనపు ఎస్ పి రమేష్ తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతీయ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాడని, అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలలో తన బోధనల ద్వారా భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పాడని అన్నారు. ఆయన ఇచ్చిన సందేశానికి ఆకర్షితులైన యువత ఇప్పటికీ ఆయన బోధనలను పాటిస్తున్నారని , జాతి నిర్మాణంలో ఆయన స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. అదనపు ఎస్ పి రమేష్ మాట్లాడుతూ నేటి యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమని అన్నారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ అధికారి మీర్ అక్బర్ అలీ, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, తహసీల్దార్ పరుశురాం, మాజీ జెడ్పిటిసి గుమ్మల మోహన్ రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామంలో పెండింగ్ ఉన్న పనులు ప్రారంబించిన నూతన సర్పంచ్ తుడుం శ్రావణి రాకేష్



**పెద్దవూర జనవరి 12 (ప్రజా జ్యోతి)**

మండల కేంద్రంలోని బసిరెడ్డి పల్లి గ్రామపంచాయతీలో సుమారుగా 6 కిలోమీటర్లు రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను సోమవారం ఉదయం 10 గంటల సమయం నుండి సాయంత్రం వరకు మూడు కిలోమీటర్ల వరకు తొలగించడం జరిగింది ప్రజలు రోడ్డు మీద వెళ్తూ చెట్లు తగులుతుండడంతో సమస్యను తెలుసుకున్న సర్పంచ్ వెంటనే చెట్లు తొలగించిన తీరును, ప్రమాదాలు జరగకుండా త్వరగా రోడ్డు ప్రయాణం మెరుగైనట్లు ఆసక్తికరంగా ప్రజలు అడిగిన వెంటనే వెన్నంట ముందుండి ముందుకు సాగుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి తురుము శ్రావణి రాకేష్. ఉప సర్పంచ్ రావుల విజయ రమేష్, గ్రామ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి,వార్డ్ నెంబర్లు,ఇ,జయమ్మ,ఐ,పద్మ. జి,శ్రీరాములు,ఇ,అనిల్. వి. లింగయ్య,తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై అజ్మీరా రమేష్

**కొండమల్లేపల్లి, జనవరి12,(ప్రజాజ్యోతి):**

సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీరా రమేష్ సూచించారు. పండుగ వేళ ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో దొంగతనాలకు అవకాశం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఊరు వెళ్లే వారు తప్పనిసరిగా తమ పక్కింటి వారికైనా సమాచారం ఇవ్వాలని, లేకపోతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందుగా తెలియజేయాలని సూచించారు. అలాగే ఇంటి చుట్టుపక్కల ఉన్న వారిని ఇల్లును గమనిస్తూ ఉండమని కోరుతూ వెళ్లాలని తెలిపారు. ఇంట్లో బంగారు ఆభరణాలు, నగదు, విలువైన వస్తువులు వదిలిపెట్టకుండా తమతో పాటు తీసుకెళ్లాలని సూచించారు. పండుగ రోజులలో దొంగల కదలికలు పెరిగే



అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలు సంక్రాంతి పండుగను సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని ఎస్సై అజ్మీరా రమేష్ విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్

### హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

నల్గొండ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి): మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లాలో 7 మున్సిపాలిటీలలోని 162 మున్సిపల్ వార్డులలో తుది ఓటరుజాబితాను ప్రచురించడమే కాకుండా, మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి లు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ జిల్లాకు సంబంధించి మున్సిపల్ ఎన్నికలకు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఈనెల 12 న వార్డుల వారిగా తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, 13న ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రచురించడం జరుగుతుందని, వీటిపై అభ్యంతరాలను స్వీకరించిన అనంతరం 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రచురిస్తామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను నిర్వహించేందుకు ఆర్ ఓ,ఏ ఆర్ ఓ, నోడల్, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలను గుర్తించడం జరిగిందని, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రిజర్వేషన్లు వచ్చిన వెంటనే ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బంది, మెటీరియల్ కు ఇదివరకే చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ వివరించారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ మునిసిపల్ ఎన్నికల రిజర్వేషన్ల ఖరారు, వార్డు లొకేషన్ ఖరారు తర్వాత ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని, మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఎన్నికల సామాగ్రి, సిబ్బంది, శిక్షణ అన్ని రకాలుగా సమకూర్చుకొని ఎన్నికలను శాంతియుత వాతావరణంలో, ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యదర్శి, కమిషనర్ డైరెక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు, సమస్యత్మక, అత్యంత సమస్యత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, తగినంత బందోబస్తు, ఎన్నికల సామాగ్రి పంపిణి, రిటర్నింగ్ అధికారులు,నోడల్ అధికారులు, ఎఫ్ ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాల నియామకం, నామినేషన్ల స్వీకరణకు కార్యాలయాల గుర్తింపు వంటి అంశాలపై ఆదేశాలు ఇచ్చారు. రెవెన్యూఅదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.





## గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం.

ఎమ్మెల్యే మందుల సామేలు



**నాగారం జనవరి 12 ప్రజా జ్యోతి.**

గ్రామ పంచాయతీ ల సమగ్ర అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు.సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని అన్నారు. గ్రామపంచాయతీ భవనాలు ప్రజలకు సేవలు అందించే కేంద్రాలుగా మారాలని, ప్రజాప్రతినిధులు మరియు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు.ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని, ప్రతి గ్రామంలో పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు.నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభంతో గ్రామస్థులకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని, అభివృద్ధి కార్యక్రమాలకు ఇది కేంద్రబిందువుగా నిలుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న ను ఎమ్మెల్యే శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరి కిషోర్ శర్మ,ఎంపీడీవో భీమ్ సింగ్, ఆర్ ఐ బాబా డాక్టర్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ ఆకుల బుచ్చిబాబు, మండల పార్టీ అధ్యక్షులు తోడుసు లింగయ్య, పానుగంటి నరసింహారెడ్డి, వెంకట బిక్షం, యలమకంటి సోమయ్య,ముకుంద రెడ్డి యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వలి సర్పంచులు గండమల్ల లక్ష్మయ్య,అంబటి శ్రీను, రవీందర్, వడ్డె వెంకన్న, నాగారం బంగ్లా ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, మోహన్ రెడ్డి దశరథ రామ్ రెడ్డి గంగి అవిలయ్య లింగారెడ్డి సైదులు పరుశరాములు సోషల్ మీడియా ఇంచార్జ్ సాయికుమార్, వార్డు మెంబర్ లు పార్టీ కార్యకర్తలు, మహిళా నేతలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### డబల్ బెడ్ రూమ్ సమస్యను పరిష్కరించాలని వినతి .

**నడిగూడెం, జనవరి 12, ప్రజా జ్యోతి:**

మండలంలోని కరివిరాల గ్రామంలో సోమవారం గ్రామసభ జరిగింది. గ్రామ సిపిఎం కార్యదర్శి కేశగాని భద్రయ్య డబల్ బెడ్ రూమ్ గృహాల సమస్యను పరిష్కరించాలని పాలకవర్గానికి,అధికారులకు విన్నవించారు.



50 డబల్ బెడ్ రూమ్ గృహాలు ఉండగా కేవలము 23 మంది మాత్రమే గృహాల్లో ఉంటున్నారని మిగిలినవి నిరుపయోగంగా ఉండటంతో విషసర్పాలు గృహాల్లోకి వస్తున్నాయని దీంతో నివాసం ఉంటున్న వారు భయాందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహాలు కేటాయించిన వారంతా వచ్చి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో గృహాలు నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరే అవకాశం ఉందన్నారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని పాలకవర్గ సభ్యులు, అధికారులు హామీ ఇచ్చినట్లు భద్రయ్య తెలిపారు.

# సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడిగా బందు శ్రీధర్ బాబు

### ప్రధాన కార్యదర్శిగా పాయిలి వెంకటనారాయణ ఎన్నిక

### ఎనిమిది – రెండు తేడాతో ఎంపిక చేసిన ఎన్నికల సమన్వయ కమిటీ

### కోదాడలో ఘనంగా జరిగిన పెరికకుల సంఘం సర్వసభ్య సమావేశం

### అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు, ముగ్గుల పోటీలు.

### సూర్యాపేట జిల్లాలో గెలిచిన సర్పంచులు, ఉపసర్పంచ్ లకు రాష్ట్ర పెరిక కుల సంఘం తరపున ఘన సన్మానం

**కోదాడ టౌన్, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

ల్లా పెరుకకుల సంఘం 766/2014 సర్వసభ్య సమావేశం మరియు సంక్రాంతి వేడుకలు మరియు సర్పంచులు ఉప సర్పంచ్లకు సన్మాన కార్యక్రమం సోమవారం కోదాడ పెరిక హాస్టల్లో ఘనంగా జరిగాయి. పెరిక హాస్టల్ అధ్యక్షుడు హస్నాబాద్ రాజేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర సంఘం అధ్యక్షుడు ఘటిక విజయ్ కుమార్, పెరిక విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడు డాక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, కోకాపేట ఆత్మగౌరవ భావన కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్, పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి సుంకరి ఆనంద్, సంక్షేమ సమితి అధ్యక్షులు బత్తిని పరమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లాకు చెందిన పిసిసి సభ్యులు శ్రీ దొంగరి వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

### 8– 2 తేడాతో కొత్త కమిటీని ఎన్నుకున్న సమన్వయ కమిటీ :

సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుని ఎన్నిక చేయడం కోసం జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి ముగ్గురు చొప్పున మొత్తం 12 మందితో సమన్వయ కమిటీ ఏర్పాటు అయింది. ఈ సమన్వయ కమిటీలోని ఎనిమిది మంది సభ్యులు (డాక్టర్ మిన్న రామకృష్ణ, దొంగరి వెంకటేశ్వర్లు, కీత భద్రయ్య, యరంశెట్టి పిచ్చయ్య, శిరంశెట్టి వెంకన్న, మార్త కృష్ణమూర్తి, దాచపల్లి వెంకన్న, పుల్లూరి అచ్చయ్య) బందు శ్రీధర్ బాబు అధ్యక్షుడుగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఇద్దరు సభ్యులు (జుట్టుకొండ సత్యనారాయణ, అంగిరేకుల నాగార్జున) సముద్రాల రాంబాబు అధ్యక్షుడిగా ఉండాలని అభిప్రాయపడ్డారు. మరో ఇద్దరు సభ్యులు (సుంకరి అజయ్ కుమార్, బొలిశెట్టి కృష్ణయ్య) తటస్థంగా వ్యవహరించారు. దీంతో అధ్యక్షుడిగా శ్రీధర్ బాబు పేరును జిల్లా సమన్వయకర్త దొంగరి వెంకటేశ్వర్లు ప్రకటించారు. దాంతోపాటు ప్రధాన కార్యదర్శిగా పాయిలి వెంకటనారాయణ ను కమిటీ ఎన్నుకున్నది. ఈ ఇద్దరికీ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

### అంగరంగ వైభవంగా సంక్రాంతి వేడుకలు :

కోదాడ పెరిక హాస్టల్లో సంక్రాంతి సంబరాలు అత్యంత ఘనంగా జరిగాయి. మహిళలకు ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ముగ్గుల పోటీలో విజేతలకు రాష్ట్ర సంఘం నాయకులు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

### సర్పంచులు ఉపసర్పంచ్ లకు ఘన సన్మానం :

సూర్యాపేట జిల్లాలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజేతలైన సర్పంచులు ఉపసర్పంచ్ లకు రాష్ట్ర పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానం నిర్వహించారు. కోదాడ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జడ్జి చిత్తలూరి సత్యనారాయణ, జిల్లా నాయకులు పాయిల కోటేశ్వరరావు, తొగరు రమేష్, దొంగరి శ్రీనివాసరావు, సుందరి వెంకటేశ్వర్లు, రామినేని సత్యనారాయణ, రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కీత విజయ్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు గజ్వేల్ సత్యనారాయణ, కోకాపేట ఆత్మగౌరవ భవన కమిటీ ప్రధాన కార్యదర్శి కుంచాల బాలరాజు శ్రీనివాస్, పెరిక విద్యార్థి వసతిగృహం ప్రధాన కార్యదర్శి అచ్చా రఘుకుమార్, కోశాధికారి బాల్దూరి రవికుమార్, ఎల్బీనగర్ జోన్ అధ్యక్షుడు బుద్దే వెంకటేశ్వర్లు, అడ్వకేట్ విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ జూకూరి మహేష్, యువజన విభాగం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మైలారిశెట్టి శెట్టి చైతన్య, ఎల్బీనగర్ జోన్ ప్రధాన కార్యదర్శి ముత్తినేని వెంకన్న తదితర నాయకులు దాదాపు వెయ్యిమంది స్వసంఘీయులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ముసాయిదా తుది ఫోటో ఓటర్ ల జాబితా విడుదల




**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మున్సిపల్ ముసాయిదా వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ సోమవారం విడుదల చేశారు.రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ పురపాలక సంఘానికి చెందిన 48 వార్డుల తుది ముసాయిదా ఫోటో ఓటర్ లిస్ట్ ను మున్సిపల్ కార్యాలయము లో పబ్లికేషన్ చేశారు. మొత్తం 48 వార్డులకు గాను 90320 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 45,128,మహిళలు47878,ఇతరులు 14 మంది ఉన్నారు.ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయము ,తహసీల్దార్ కార్యాలయాలలో 1 నుండి 48 వార్డుల ఓటర్ లిస్ట్ లుఅందుబాటులో ఉంచినట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జ్ఞానేశ్వరీ, టిపివో అంజయ్య, ఆర్.ఐ లు సాంబయ్య ,మనోజ్ కుమార్,ప్రసాద్,వార్డు ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగల చేతివాటం

**మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ**

**మూడు తులాలు ఉన్నట్టు బాధితురాలి ఫిర్యాదు**

**కేసు విచారిస్తున్న పోలీస్ లు**

**నూతనకల్.. జనవరి 12 ప్రజా జ్యోతి :**

గుర్తు తెలియని వ్యక్తులు మహిళ మెడలోనుంచి మూడు తులాల పుస్తెల తాడును అపహరించిన ఘటన మండల పరిధిలోని బిక్కుమల్ల గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలం పరిధిలోని బిక్కుమల్ల గ్రామానికి చెందిన ఇటికాల వెంకటమ్మ బిక్కుమల్ల తానంచర్ల గ్రామాల మధ్య గల బ్రిడ్జి వద్ద కల్లు అమ్ముతుంటోంది.. వృత్తి రిత్యా గౌడ్ అవ్వడంతో వారికి అదే జీవనాధారం.. నిత్యం మాదిరిగానే సోమవారం కూడా కల్లు గుడిసె దగ్గర ఒంటరిగానే ఉన్నది వెంకటమ్మ. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై అటుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులు కల్లుకావాలని దగ్గరకు వచ్చి నమ్మిచ్చి మహిళ మెడలోనుంచి పుస్తెల తాడును అపహరించినట్టు ఎస్సై తెలిపారు.. బాధితురాలు వెంకటమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న స్థానిక ఎస్సై దర్యాప్తు చేస్తున్నట్టు వెల్లడించారు.. సీసీ కెమెరాల ఆదారంగా కేసును విచారిస్తున్నట్టు



ఆయన వివరించారు. గుర్తు తెలియని వ్యక్తులతో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.. అనుమాన స్పదంగా ఎవ్వరైనా కనిపిస్తే వెంటనే 100కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు..

# స్వామి వివేకానంద ఆలోచనలే యువతకు నిజమైన రక్షణ కవచం-- హుజూర్ నగర్ సీఐ చరమందరాజు

**హుజూర్ నగర్ జనవరి 12 (ప్రజా జ్యోతి)**

స్వామి వివేకానంద ఆలోచనలే యువతకు నిజమైన రక్షణ కవచం అని హుజూర్ నగర్ సీఐ చరమందరాజు అన్నారు.సోమవారం స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా పట్టణంలోని వివేకానంద విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడారు. నేటి యువతకు స్వామి వివేకానంద అవసరమని భారత యువతకు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సేవాభావం నేర్పిన మహానుభావుడు స్వామి వివేకానందుడని పేర్కొన్నారు. నేటి సమాజంలో యువత చెడు అలవాట్లకు, మత్తుపదార్థాలకు, హింస వైపు ఆకర్షితమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితుల్లో స్వామి వివేకానంద ఆలోచనలు యువతను సరైన దారిలో నడిపించే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాల వైపు యువతను మళ్లించాల్సిన బాధ్యత సమాజం మొత్తం మీద ఉందని తెలిపారు.పోలీసు శాఖ కూడా యువత రక్షణ, భద్రత, అవగాహన



కార్యక్రమాలకు పెద్దపీట వేస్తోందని చెప్పారు. చట్టానికి భయపడే సమాజం కంటే, చట్టాన్ని గౌరవించే సమాజం ఏర్పడాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, మాజీ ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, ప్రియదర్శిని విద్యా సంస్థల చైర్మన్ శ్రీనివాస రెడ్డి, గుండా రమేష్, సీతయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామంలో చీకటి తొలగించి వెలుగులు నింపుతున్న సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్



**నెల కొద్దిగా ఉన్న వీధిలైట్ల సమస్యకు ముగింపు**

ఆత్మకూరు ఎం జనవరి 12 (ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ గ్రామంలో గత కొన్ని నెలలుగా వీధిలైట్లు వెలగక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ తక్షణమే స్పందించారు. పనిచేయని పాత వీధిలైట్లను తొలగించి, వాటి స్థానంలో కొత్త వీధిలైట్లు ఏర్పాటు చేయించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. సర్పంచ్ స్వయంగా చొరవ తీసుకొని వీధిలైట్ల మరమ్మతులు, కొత్త లైట్ల ఏర్పాటు పనులను పర్యవేక్షిస్తున్నారు. దీంతో గ్రామ వీధులు తిరిగి వెలుగులతో నిండుతూ ప్రజలకు భద్రత, సౌకర్యం మెరుగుపడుతోంది. రాత్రి వేళల్లో ప్రమాదాలు తగ్గుతాయని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్న సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ వార్డు సభ్యులు గడ్డం సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా గొంతుకకు నూతన ఊపిరి: ప్రజాజ్యోతి నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సిఐ హనుమంతు

**ఆత్మకూరు ఎం జనవరి 12 (ప్రజా జ్యోతి)**

ప్రజా జ్యోతి దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆత్మకూరు సిఐ హనుమంతు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే నిబద్ధత గల జర్నలిజం సమాజానికి అవసరమని పేర్కొన్నారు. ప్రజల పక్షాన నిలబడి నిజాయితీగల వార్తలను అందించడంలో ప్రజా జ్యోతి దినపత్రిక కీలక పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా జ్యోతి దినపత్రిక మండల విలేకరి మల్లం నవీన్ గౌడ్ హెడ్ కానిస్టేబుల్ మల్లేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



# ఆత్మకూర్ మిర్ర కాలువ సమస్యపై సర్పంచ్ ధనలక్ష్మి వినతి పత్రం అందజేత

త్వరలోనే పూర్తి పరిష్కారం : ఇరిగేషన్ ఈఈ శైలేందర్

ఆత్మకూర్ ఎం జనవరి 12 (ప్రజా జ్యోతి)

ఆత్మకూర్ మండల కేంద్రంలోని వీర్ల చెరువు నుంచి కొత్త చెరువుకు వెళ్లే మిర్ర కాలువను నక్షా ప్రకారం చూపించి వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మి గారు ఇరిగేషన్ ఈఈ శైలేందర్ ను కోరడం జరిగింది.కాలువ లేకపోవడంతో రైతులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ విజ్ఞప్తికి వెంటనే స్పందించిన ఇరిగేషన్ ఈఈ కాలువ సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించి అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ జెడ్పిటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇస్తుందని, గ్రామాల్లో సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కరించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కోరే బిక్షపతి, గుండెగాని సత్తయ్య, లోడి శ్రీను,వార్డు సభ్యులు లోడి సోములు గడ్డం సతీష్, మహ్మద్ అజీమొద్దీన్, ఎలిమినేటి ఎలందర్, మాధ సత్తయ్య తదితరులు పాల్గొని కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు చూపుతున్న చొరవను గ్రామస్తులు హర్షాతిరేకాలతో స్వాగతించారు.



# సభ్య సమాజానికి నేతల బూతుల మెసేజ్

**నా బూతే నా భవిష్యత్తు ఉంటున్న బూర్జువా పార్టీలు**

**పాలకవీడు, జనవరి 12(ప్రజా జ్యోతి):**



కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నేతల బూతుల మాటలతో సభ్య సమాజం తలదించుకుంటుంది. సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు వ్యాఖ్య. ఇటీవల కాలంలో పత్రికల్లో టీవీ ఛానలల్లో సోషల్ మీడియాలో సభ్య సమాజానికి రాజకీయ నేతల బూతులు మెసేజ్ పంపిస్తున్నారని ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరంగా దాపురించిందని, తెలంగాణ నేతలు యువ సమాజానికి ఏమి సందేశమిస్తున్నారని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. సోమవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో బూతులు మాట్లాడమే నాయకుడికి ఆభరణంగా మారిందని, మాటకు ముందు ఒక బూతు... మాట తర్వాత ఒక బూతు మాట్లాడుతూ నేతలు సమాజాన్ని బూతుమయం చేస్తున్నారు అని కమ్యూనిస్టులు మిహా మిగతా వారు బూతు మాటల్లో పోర్లాడుతున్నారని, గతంలో ఈ రాష్ట్రానికి ఎన్టీ రామారావు, వైయస్ రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా కొనసాగిన సందర్భంగా ఇలాంటి నీచమైన భాష ఉపయోగించ లేదని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ని పట్టుకొని అరే బట్టేబాజ్ అని ఒక జాతీయ పార్టీ నాయకుడు పార్లమెంటు సభ్యులు సంబోధిస్తున్నాడని, పీకనీకి అసెంబ్లీకి వచ్చినవా అని ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి మాట్లాడుతున్నారని, ఇక కేటీఆర్ నోటికి తలుపు తాళం ఉండదని, మహిళా నాయకురాళ్లు కూడా ఇదేవిధంగా మాట్లాడుకోవడం అత్యంత శోచనీయమని భావితరాలకు మీరు ఏమి సందేశం ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. పై బూతు నాయకులు ప్రతిరోజు వామ పక్ష పార్టీల కార్యాలయాలకు వెళ్లి ఒక గంట సేపు మాట్లాడడంలో శిక్షణ తీసుకోవాలని, మంచి మర్యాద వ్యక్తిత్వం నేర్చుకోవాలని, ఆయన హితవు పలికారు.

## ఈ నెల18న హలోకామ్రేడ్స్ ఛలోఖమ్మం

చింతపల్లి జనవరి12 (ప్రజాజ్యోతి)సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభ ఈ నెల18 తేదీన ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టులను భారీగా తరలించే విధంగా గ్రామాల్లో కమ్యూనిస్టు నాయకులు కమిటీలతో పాటు సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపడుతున్నారు.అన్ని వర్గాల ప్రజలను ఈ సభకు తరలించే విదంగా కార్యాచరణ తాలుస్తున్నారు.తీర్మలాపురం గ్రామంలోని సీపీఐ పార్టీ ఉప సర్పంచి జోగు శ్రీరాములు సీపీఐ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.అనంతరం సీపీఐ మండల పార్టీ అధ్యక్షుడు పోలె వెంకటయ్య మాట్లాడుతూ వంద సంవత్సరాల త్యాగాలు చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని గుర్తు చేశారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా సాగిన భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అనేక నిషేధాజ్ఞాలు ఎదురుకున్నామన్నారు.నిత్యం పేదల పక్షాన పోరాటాలు చేస్తూ ఎన్నో విజయాలు సాధించమన్నారు.చరిత్రలో సీపీఐ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని పేర్కొన్నారు.ఈ మహా సభకు 40 దేశాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. సీపీఐ 100 వంద సంవత్సరాల ముగింపు ఉత్సవాలకు అన్ని వర్గాల ప్రజలు సహరించి విజయవంతం చేయాలని కోరారు.అనంతరం తీర్మలాపురం గ్రామ ఉప సర్పంచి జోగు మంజుల శ్రీరాములును సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ అధ్యక్షులు పోలె వెంకటయ్య,మండల కార్యవర్గ సభ్యులు కోడిదాల వెంకటయ్య,గ్రామశాఖ అధ్యక్షులు జోగు శ్రీరాములు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యం -- పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తుంది

## ఉత్తమ్ దంపతుల మాటలు ఉత్తుత్తి మాటలే

## కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

**కోదాడ టౌన్, జనవరి 12 ( ప్రజా జ్యోతి):**



ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కోదాడ మండలంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులుగా గెలుపొందిన వారికి నిర్వహించిన సన్మాన సభలో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూరాష్ట్రంలో మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, కాంగ్రెస్



పార్టీ కాలయాపన తప్ప ప్రజలకు ఏమీ చేయలేకపోతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే రాష్ట్రం బాగుందని ప్రజలు భావిస్తున్నారని, అదే తీర్పును ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు స్పష్టంగా ఇచ్చారని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మళ్లీ అధికారంలోకి



రావడం కష్టమని గ్రహించి కోట్ల రూపాయల దోపిడీకి తెగబడుతున్నారని, సమస్యలపై ప్రశ్నించిన వారిపై పోలీసులను ప్రయోగిస్తూ లాఠీలతో సమాధానం చెప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ లూటీ రాజ్యం, పోలీసుల లాఠీ రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు సహా అనేక సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కనీసం యూరియా కూడా సకాలంలో అందించలేకపోతున్నారని, రైతుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని కాంగ్రెస్ నాయకులు యూరియా ను బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటూ తమ ఆదాయంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు.గాలి మోటార్లలో తిరుగుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని గొప్పలు చెప్పుకునే ఉత్తమ్ దంపతులకు కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎప్పుడూ వందల కోట్ల అభివృద్ధి చేశామని చెప్పే వారి మాటలు ఉత్తుత్తి మాటలేనని అన్నారు. వారు చేసిన మోసాలకు ప్రతిఫలంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ప్రజలు మెజారిటీ స్థానాలు అప్పజెప్పి గట్టిగా బుద్ధి చెప్పారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఫలితాలలో బీఆర్ఎస్ పార్టీ ఆదరణను చూసి రాష్ట్ర ప్రభుత్వం భయపడి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సహకార



సంఘాల ఎన్నికలను నిర్వహించడకుండా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రం లో ఎప్పుడూ ఏ ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.హామీల అమలుకు చేతకాని కాంగ్రెస్ పార్టీది మాటల ప్రభుత్వమైతే, గత పదేళ్లుగా అన్ని వర్గాలను ఆదుకుంటూ అభివృద్ధి చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వమే చేతల ప్రభుత్వమని కొనియాడారు. రాజకీయ జీవితంలో గెలుపోటములు సహజమని, ఓటమికి కృంగిపోవద్దని, ఓటములు లేకుండా విజయాలు సాధ్యం కాదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓడిపోయిన టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, ఇదే స్ఫూర్తితో రాబోయే ప్రతి ఎన్నికలో గులాబీ జెండా ఎగరేలా కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## హాలియా మున్సిపల్ తుది ఫోటో ఓటర్ ల జాబితా విడుదల

హాలియా,జనవరి12(ప్రజా జ్యోతి)

హాలియా మున్సిపల్ ముసాయిదా వార్డుల వారీగా తుది ఫోటో ఓటర్ల జాబితాను మున్సిపల్ కమిషనర్ యం రామదుర్గా రెడ్డి సోమవారం విడుదల చేశారు.రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు హాలియా పురపాలక సంఘానికి చెందిన 12 వార్డుల తుది ముసాయిదా ఫోటో ఓటర్ లిస్ట్ ను మున్సిపల్ కార్యాలయములో పబ్లికేషన్ చేశారు.మొత్తం 12 వార్డులకు గాను 12,901 మంది ఓటర్లు ఉండగా, అందులో పురుషులు 6270 మహిళలు6529 ఇతరులు ఇద్దరు ఉన్నారు.ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ కార్యాలయం,జిల్లా కలెక్టర్ కార్యాలయం,సబ్ కలెక్టర్ కార్యాలయము త ప ా సీ ల ా ద ం కార్యాలయాలలో 1 నుండి12 వార్డుల ఓటర్ లిస్ట్ లు అందుబాటులో ఉంచినట్లు కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వార్డు అధికారులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ యోగా పోటీలకు ఎంపికైన కె ఎస్ రావుకు ఘన సన్మానం



**కోదాడ టౌన్,జనవరి 12 (ప్రజా జ్యోతి):**

కోదాడ, జనవరి 12:ఇటీవల జరిగిన ఆల్ ఇండియా మాస్టర్స్ స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ 2025--26 లో అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.కీతా శ్రీనివాసరావు విద్యాభ్యాసంలో ఎం ,ఎస్ సి., ఎం ఏ., బీ,ఈడీ., ఎం ఎస్ సి (యోగ) అర్హతలు సాధించారు. యోగాని శాస్త్రీయంగా ఆచరిస్తూ, శిక్షణ ఇవ్వడంలోనూ విశేష అనుభవం కలిగి ఉన్నారు. కె.ఎస్.రావును స్థానిక పెరిక భవన్ లో సూర్యాపేట జిల్లా పెరిక సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్, పెరిక సంఘం పెద్దలు ముత్తినేని వీరయ్య పాల్గొని కె ఎస్ రావుని గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ యోగాలో జాతీయస్థాయిలో రాణించిన కేఎస్ రావును అభినందించడం పెరిక సంఘం కు ఎంతో అదృష్టమని ఆయన అన్నారు. రాబోయే రోజులలో కే ఎస్ రావు ఇంకా పెద్ద పెద్ద యోగ పోటీలలో పాల్గొనాలని అన్నారు. కే ఎస్ రావుకు పెరిక సంఘం తో పాటు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం రావడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం మిత్రుడు మాతంగి సురేష్ కె ఎస్ రావును శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. సూర్యాపేట జిల్లా పెరిక సంఘం ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

## ఇన్నోవేషన్‌లో అంతర్జాతీయ గుర్తింపుకు ఘన సన్మానం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 12 (ప్రజాజ్యోతి)**



ఇటీవల థయిలాండ్‌లో జరిగిన అంతర్జాతీయ ఇన్నోవేషన్ పోటీల్లో సిల్వర్ మెడల్ సాధించి ముక్తాపూర్ గ్రామానికి గర్వకారణంగా నిలిచిన గోదాసు నర్సింహాను సోమవారం రోజున గ్రామ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింహా ప్రతిభను పలువురు ప్రశంసిస్తూ, ఆయన విజయం గ్రామ యువతకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు ప్రకాష్ రెడ్డి, ఇట్టామోని నరేందర్, కొండమడుగు మైసయ్య, నార్లకంటి రాంరెడ్డి, బండారు శేఖర్ రెడ్డి, ఇట్టామోని మహేష్, సప్పిడి శేఖర్ రెడ్డి, బండారు వినోద్ రెడ్డి, కొండమడుగు శ్రీకాంత్, పోతగళ్ల తరుణ్, ఒంట్టేరు ఎల్లయ్య పాల్గొన్నారు.

### రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 12, (ప్రజాజ్యోతి) : రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన క్యాలెండర్ ను సోమవారం ఆవిష్కరించారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టినట్లు తెలంగాణ రజక వృత్తిదారుల మండల కన్వీనర్ రాచకొండ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం గ్రామ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, సర్వేల్ గ్రామ సర్పంచ్ చిలకరాజు చందన రాజు, వావిళ్ళపల్లి సర్పంచ్ ఐతరాజు సరళ పాల్గొన్నారు.



# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలు నిర్మించేందుకు భూములను గుర్తించాము

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ జనవరి 12 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంలో భాగంగా నల్గొండ జిల్లాలో 6 నియోజకవర్గాలలో 6 పాఠశాలలను నిర్మించేందుకు భూములను గుర్తించామని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు తెలియజేశారు. సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావులతో కలిసి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నల్గొండ, మునుగోడు నియోజకవర్గాల పాఠశాల పనులు ప్రారంభమయ్యాయని, తక్కిన 4 పాఠశాలల



టెండర్లు పూర్తయ్యాయని, భూమికి సంబంధించి సిసిఎల్ఏకు నివేదించడం జరిగిందని తెలుపగా, డిప్యూటీ సీఎం మాట్లాడుతూ సిసిఎల్ఏ తో మాట్లాడి భూమి సమస్యను పరిష్కరించాలని, తక్కిన పాఠశాలల నిర్మాణానికి అవసరమైన భూములను అప్పగించి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. వచ్చే సంవత్సరం నాటికి అన్ని పాఠశాలలు ప్రారంభం కావాలని, నెలకు ఒకసారి కలెక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలో నిర్మాణం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించాలని, 15 రోజులకు ఒకసారి పూర్తయిన నిర్మాణాల ఆధారంగా బిల్లులను చెల్లించడం జరుగుతుందని, కలెక్టర్లు క్యాలెండర్ ఏర్పాటు చేసుకొని క్యాలండర్ ప్రకారం పనులు చేసేలా చర్యలు తీసుకోవాలని, భూ సమస్యల వల్ల ఇంకా ప్రారంభం కాని వాటిని తక్షణమే పరిష్కరించి భూములు కేటాయించాలని, టెండర్లు పూర్తయి పని కాని చోట వెంటనే పూర్తిచేసి భూమి పూజ చేయాలని చెప్పారు. పాఠశాలల నిర్మాణం నాణ్యతగా ఉండేలా థర్డ్ పార్టీ కంట్రోల్ ఏజెన్సీ ని



నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశీలించేందుకుగాను డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని చెప్పారు. రాష్ట్ర స్థాయిలో భూ సమస్యలకు సంబంధించి సీసీఎల్ఏ తో మాట్లాడి పరిష్కరించాలని, పనుల పురోగతిపై ప్రతిరోజు సమాచారం ఇవ్వాలని, నిధులకు సంబంధించి ఎక్కడ జాప్యం జరగకుండా చూసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నదని, గతం నుండి గురుకుల వ్యవస్థకు ఎంతో ప్రాధాన్యత ఉందనిజ్ విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపడంతో పాటు, భవిష్యత్తులో మంచి స్థానంలో ఉండేందుకు ఈ పాఠశాల ఉపయోగపడతాయని, పాఠశాలల నిర్మాణంతో పాటుజ్ మౌలిక సదుపాయాల కల్పన ముఖ్యమని, జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను మిషన్ మోడ్ లో తీసుకుని పనిచేయాలని కోరారు. రెవెన్యూ అదనపుకలెక్టర్ జే. శ్రీనివాస్ జ్మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఆర్డీవోలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# జనగాం గ్రామంలో పుస్తకాల ఊరేగింపు

**ప్రతి ఒక్కరూ గ్రంథలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**కాళోజీ గ్రంథలయం అధ్యక్షుడు నాగభూషణం పిలుపు**

**సంస్థాన్ నారాయణపురం,**

జనవరి 12, (ప్రజాజ్యోతి) : గ్రామంలోని గ్రంథలయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పుస్తకాలు చదవాలని సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని కాళోజీ గ్రంథలయ అధ్యక్షుడు ఆందోజు నాగభూషణం కోరారు. సోమవారం ఆయన గ్రంథలయంలోని పుస్తకాలను తోపిడి బండి పై పెట్టి గ్రామంలోని వీధుల గుండా తిప్పుతూ పుస్తకాలను ఊరేగింపు చేశారు. వాడవాడకు ఆగుతూ గ్రామ ప్రజలను పిలిచి పుస్తకాల విలువను వివరిస్తూ గ్రంథలయానికి రావాలని ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదవాలని కోరారు. దీనికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తున్నట్లు వివరించారు. సంక్రాంతి పండుగ సెలవులకు విద్యార్థులు బంధువులు ప్రజలు గ్రామంలో ఉన్నందున అందరికీ పుస్తకాలను ఊరేగింపు ద్వారా పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. వినూత్నంగా పుస్తకాల ఊరేగింపు కార్యక్రమాన్ని చేపట్టిన గ్రంథలయం అధ్యక్షుడు



నాగభూషణం ను ప్రజలు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లోడే యాదయ్య, సభ్యులు ఎదుటి తిరుమలేష్, స్వామి, రాజు, రవితేజ, మల్లేష్, జంగయ్య, రవి, శ్రీకాంత్, మధు, నరసింహాచారి, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం తరపున అవసరమైన సహకారం అందిస్తాం

### ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



**ఆలేరు జనవరి 12 (ప్రజా జ్యోతి)**

ఆలయ చరిత్రక ప్రాధాన్యతను కాపాడుతూ అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రభుత్వ తరపున అవసరమైన సహకారం అందిస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కుర్రపాకలోని ప్రఖ్యాత సోమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ సౌందర్య వర్తనం భక్తులకు సౌకర్యాలు మౌలిక వసతుల మెరుగుదల రహదారులు పారిశుద్ధం వంటి అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. కురడుపాక సోమేశ్వర్ ఆలయాన్ని భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నీల పద్మ,మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్ట విజయేందర్ రెడ్డి, చాడ రాజు, ఇమ్రాన్ ఖాన్, కాటమరాజు, మామిడాల నర్సింలు, భీమగోని సంతోష్, అమృతం బాలరాజు, గౌడ మఠం రాజశేఖర్, గాదె సోమిరెడ్డి, పాల్గొన్నారు.

# సమ్మక్క- సారక్క జాతర పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ):**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమ్మక్క - సారక్క జాతర వాల్ పోస్టర్లను సోమవారం హైదరాబాదులో ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క,కొండా సురేఖ , నల్లగొండ ఇంచార్జ్ మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ణతోపాటు ఎమ్మెల్సీ, ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ రామచంద్రనాయక్ , టూరిజం చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప సన్నిధిలో.. ఎమ్మెల్యే బిఎల్ఆర్ కు తులాభారం..!

## పుణ్యక్షేత్రాల్లో పేదలకు దుస్తులు పంపిణీ చేసేందుకు సన్నద్ధం

**మిర్యాలగూడ, జనవరి 12,( ప్రజాజ్యోతి ):**

పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నందు సోమవారం జరిగిన పులిమేడు ఆశ్రమం అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్



ఆర్ ) పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరంతీర్థయాత్రలలో ఆశ్రమ స్వాములు వివిధ పుణ్యక్షేత్రాల లోని దేవాలయాల వద్ద పేదలకు దుస్తులు ఉచితంగా పంపిణీ చేసేందుకుగాను



తులాభారం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ ను దుస్తులతో తులాభారం వేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులిమేడు ఆశ్రమ నిర్వాహకులు ప్రతిఏటా ఆనవాయితీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పుణ్యక్షేత్రాలలోని వందల సంఖ్యలో పేదలకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీ యమని అన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ముక్కపాటి వెంకటేశ్వరరావు,సామాజికవేత్త గుడిపాటి నవీన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, గురుస్వాములు దేశిడి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, సర్పంచ్ సిద్దు నాయక్, పాతూరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# పేదవాడికి వరం సీఎం సహాయ నిధి

### ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశానుసారం చెక్కుల పంపిణీ

**మునుగోడు జనవరి,11, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలలో 90 మంది లబ్ధిదారులకు 2452000 రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాను సారం ప్రకారం మండల నాయకులతో పాటు నూతనంగా ఎన్నికైన సర్పంచులు మరియు నాయకులు కలిసి బాధితులకు చెక్కులను అందజేశారు. అనంతరం కాంగ్రెస్ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్



రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం లోని మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా మన నాయకుడు రాజగోపాల్ రెడ్డి త్వరలో మంత్రి పదవి వస్తుందని నియోజకవర్గంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఏ ఒక్క సమస్య రాకుండా కృషి చేస్తుండు ఇంకానుండి మంత్రి పదవి వచ్చిన ప్రజల కోసమే పోరాడే మన నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని నిరంతరం ప్రజలు శ్రేయస్సు కోసం ఎదురుచూస్తూ తనవంతు సహాయం చేస్తూ ముందుకు తీసుకెళుతున్న మన నాయకుడు కోసం ప్రజలు అందరూ కృషి చేయాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో, నల్గొండ డిసిసిబి చైర్మన్, కుంభం శ్రీనివాస్ రెడ్డి, చండూర్ మార్కెట్ చైర్మన్ దో టి నారాయణ, మండల అధ్యక్షులు సైదులు మరియు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వామి వివేకానంద సూక్తులు యువతకు జీవన దిశానిర్దేశం

### మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్

**గరిడేపల్లి, జనవరి 12 (ప్రజా జ్యోతి):**

భారత దేశ యువతకు ఆత్మ విశ్వాసం,దేశభక్తి,సేవాభావాన్ని నింపిన మహానుభావుడు స్వామి వివేకానంద అని మాజీ ఎంపీటీసీ పాకాల పరమేష్ అన్నారు.సోమ వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ హనుమాన్ యూత్ మిత్రుల ఆధ్వర్యంలో స్వా మి వివేకానంద జయంతి (జాతీయ యువజన దినోత్సవం) వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేచి నిలబడి లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు అనే స్వామి వివేకానంద సూక్తి ప్రతి యువకుడి జీవితానికి మార్గదర్శకమని అన్నారు.నేటి యువత చదువుతో పాటు క్రమ శిక్షణ,నైతిక విలువలు,సేవా భావాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు.యువతలో దాగి ఉన్న శక్తిని గుర్తించి,దానిని సమాజం,దేశ అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు.స్వామి వివేకానంద ప్రసంగాలు యువతలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించి,బాధ్య తాయుతమైన పౌరులుగా తీర్చి దిద్దుతాయని పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం స్వామి వివేకానంద జయంతిని నిర్వహిస్తూ ఆయన బోధనలు ఆచరణలో పెట్టుకోవడం అభినందనీయమని చెప్పారు.ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమం లో నిమ్మల శ్రీనివాసు,సత్యనారా యణ,కడారు శ్రీను,ఆకుల పుల్లయ్య నాయుడు,పాకాల నగేష్, తదితరులు పాల్గొన్నారు

